# పెద్దల సుద్దులు

"మన అయ్యవార్లంగారు అంత తెలివిగలవాడా అండీ! ఆయన కొడుకు వొట్టి దద్దమ్మగా తయారయ్యాడేమండీ!" అని అడిగాడు అంజయ్య.

కామావధాన్లు, జందెం వేగంగా తిప్పుచూ, "అవునోయ్, మన పెద్దలు చెప్పనే చెప్పారు పండిత పుత్రః పరమశుంఠః" అన్నారు.

"అయితే మన శాస్త్రిగారి కొడుకు మాటేంచెపుతారు? తండ్రి కంటే గొప్ప వాడయ్యేటట్టున్నాడే!"

"అదీ మన పెద్దలే చెప్పారు. ఎక్కడన్నా పులికి పిల్లిపిల్ల పుడుతుందటోయ్" అన్నాడు కామావధాన్లు.

"అవునండి, అవును మనపెద్దలు చెప్పందేముంది?" అని నాలిక మడత వేశాడు అంజయ్య.